

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,12 డిశంబర్ 2025 | 8 పేజీలు


## ప్రజల సంతృప్తి స్థాయిని

# మరింత పెంచేలా చర్యలు

**- వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్‌కు వివరించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి**




**ఏలూరు,మేజర్‌న్యూస్ :**పెన్షన్లు, రేషన్ పంపిణీ, అన్న క్యాంటీన్ల నిర్వహణ, రైతులకు,ఆసుపత్రులలో రోగులకుసేవలు,తదితర అంశాలలో ప్రజల సంతృప్తి స్థాయిని మరింత పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయా నంద్‌కు తెలియజేసారు.ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం పెన్షన్లు, రేషన్ పంపిణీ,రిజిస్ట్రేషన్ ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు,ఆర్టీసీ,ధాన్యంసేకరణ, రైతులకు సేవలు, తదితర ప్రభుత్వ సేవలలో ప్రజల సంతృప్తి స్థాయి, కలెక్టర్ల కాన్ఫరెన్స్ సంసిద్ధత అంశాలపై జిల్లాల కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈసందర్భంగా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ వెట్రిసెల్వి సీఎస్‌కి వివరించారు.ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ పెన్షన్లు, రేషన్ పంపిణీ, రిజిస్ట్రేషన్, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య సేవలు వంటి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతీసేవలలోనూ అవినీతికి తావులేకుండాప్రజల సంతృప్తి స్తాయిని పెంచేలా అధికారులుపనిచేయాలని,లబ్ధిదారులపట్ల సిబ్బంది మర్యాద పూర్వకంగా ఉండాలన్నారు.ముఖ్యంగా పెన్షన్లను లబ్ధిదారులకు ఇంటివద్దే అందించాలని, అవినీతికి తావులేకుండా లబ్ధిదారులతో మర్యాద పూర్వకమైన ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ సేవలు గురించి ప్రజలలో అవగాహనకలిగించి,దళారీ వ్యవస్థ, అవినీతికి తావులేకుండా రిజిస్ట్రేషన్ సేవలుండేలా కలెక్టర్లు పర్యవేక్షించాలన్నారు. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సామజిక పెన్షన్లను సచివాలయ సిబ్బందిలబ్ధిదారుల ఇళ్లవద్దకే వెళ్లి అందిస్తున్నారని,జిల్లాలో రేషన్ పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు

- తరువాయి 2లో..

## నేడు ఆగిరిపల్లి తహసిల్దార్

# కార్యాలయంలో ప్రజాదర్బార్





**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఆగిరపల్లి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బి.భార్గవి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార

- తరువాయి 2లో..

## ఉమ్మడి ప.గో.జిల్లా గ్రంథాలయ

# సంస్థ చైర్మన్‌గా జుత్తుగ నాగరాజు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజును ప్రభుత్వం నియమించింది.ఈమేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకుజుత్తుగా నాగరాజు నియమితులు కావడంతో జనసేన, కూటమినేతలు హర్షం వ్యక్తం చేశారు.



# అంగన్వాడివాడి సిబ్బంది స్మార్ట్ ఫోన్‌ల ద్వారా మేలైన సర్వీసులు

**- డిజిటలైజేషన్ కోసమే అందజేత - జిల్లా కలెక్టర్ నాగరాణి,ఎస్పీ అస్మి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** గురువారం కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు అంగన్వాడి సూపర్ వైజర్, మానిటరింగ్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి స్మార్ట్ ఫోన్స్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అంగన్వాడివాడి సిబ్బంది స్మార్ట్ ఫోన్స్ ద్వారామేలైనసర్వీసులు అందించాలన్నారు. డిజిటలైజేషన్ కోసమే స్మార్ట్‌ఫోన్స్అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలో 1,626 అంగన్వాడి

- తరువాయి 2లో..

## 13న ఉమ్మడి ప.గో.జిల్లా వ్యాప్తంగా

# జాతీయ లోక్ అదాలత్

**- ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా అధికారులు,న్యాయవాదులు కృషి చేయాలి**

**- విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్తా అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్‌ను ఈనెల 13వ తేదీన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తియస్.శ్రీదేవి పేర్కొన్నారు.గురువారం సాయత్రం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరులు సమావేశంలో తెలియజేశారు. ఈసందర్భంగా యస్.శ్రీదేవి మాట్లాడుతూ ఉమ్మడి



పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని ఈజాతీయలోక్ అదాలత్ నందు రాజీ

- తరువాయి 2లో..

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు స్వయంగా

# చేపట్టిన జిల్లా ఎస్పి శివ కిషోర్

**- ఏలూరులో రద్దీగా ఉన్న ప్రాంతాల్లో కాలినడకన పర్యటన**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ స్థానిక ఫైర్ స్టేషన్ నుండి ఫుట్ పెట్రోలింగ్ ను నిర్వహించారు.ఏలూరు నగరంలో ట్రాఫిక్ సమస్యలు తెలుసు కునేందుకు స్వయంగా రంగంలోకి దిగిన జిల్లా ఎస్పీ. గురువారం రాత్రి స్వయంగా రోడ్లపై నడుచు కుంటూ వెళ్తూ ట్రాఫిక్ రద్దీగా ఉన్న ప్రాంతాలు ఆర్.ఆర్ పేట ఫైర్ స్టేషన్,కొత్త బస్టాండ్ ఏరియాలో పర్యటించారు.ఫుట్ పాత్‌పై ఉన్న వ్యాపారస్తులను సైతంవివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు నగరంలో తీసుకోవాల్సిన చర్యలను గురించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు సలహాలు, ఆదేశాలు ఇచ్చారు. ప్రజల్లో భద్రతాభావన పెంపొందించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, పౌరుల రక్షణ కోసం ఈ ప్రత్యేక ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.జిల్లావ్యాప్తంగా ఎస్పీ ఆదేశాల మేరకు ఏలూరు,జంగారెడ్డిగూడెం, పోలవరం, నూజివీడు సబ్ డివిజన్లలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు తమపరిధిలో విస్తృతంగా ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. సాయంత్రం సమయంలో స్కూల్‌లు, కాలేజీలు ,ప్రభుత్వ కార్యాలయాలు ముగిసిన తరువాత ఇంటికి తిరుగుప్రయాణంలో ఉన్న విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలుకు ఎటువంటి ఆకతాయిల వేధింపులు లేకుండా, అసాంఘిక కార్య కలాపాలకు అవకాశ ముండకుండా ముందస్తుచర్యలు చేపట్టడమే ఈ పెట్రోలింగ్ ప్రధానలక్ష్యంఅన్నారు.అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు పెట్రోలింగ్ సమయంలో పబ్లిక్ ప్రాంతాలు, బస్ స్టాండ్లు,

- తరువాయి 2లో..

# బాధిత విద్యార్థికి జై భీమ్ యువసేన ఫౌండేషన్ చేయూత



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** జై భీమ్ యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా ఈ నెల కూడా మానవత సేవలో భాగంగా ఆచంట మండలం, వల్లూరు పంచాయతీ శివారులోని చిల్లేవారి పాలెం గ్రామానికి చెందిన గుండె నరేంద్ర ఐటిఐ స్టూడెంట్ దురదృష్టవశాత్తు తీవ్రమైన రోడ్డు ప్రమాదానికి గురై, మెదడుకు గాయాలతో రాజమండ్రి బొల్లినేని హాస్పిటల్‌లో కోమాలో ఉన్నాడు.సుమారు నెలరోజులు హాస్పిటల్లో సుమారు 5 లక్షలకు పైగా ఖర్చు పెట్టి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికిఈ క్లిష్ట సమయంలో మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన జై భీమ్ యువసేన ఫౌండేషన్ సభ్యులు,స్పాన్సర్లు కలిసి రూ.44వేలు విరాళం అందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, మదర్ తెరిస్సా జాతీయ సేవా అవార్డు గ్రహీత గెడ్డం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ “మానవత్వం కన్నా గొప్ప దానం లేదు. నరేంద్ర వంటి పేద కుటుంబాలకు చేయూతనివ్వడం మా ఫౌండేషన్ బాధ్యతగా భావిస్తుందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జై భీమ్ యువసేన ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు రాయపూడి భవాని శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ ‘సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికి ఆదర్శంగా నిలుస్తాయి. నరేంద్ర త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో యలమంచిలి మండలం ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ సామ్యూల్ పుల్లారావు,డాక్టర్ గుబ్బల జయరాజు ,వడ్డీ నరేష్, బుడితి ప్రవీణ్,తాడి రత్నంరాజు,చిల్లె పుష్పరాజ్, కొక్కిరి సురేష్,మానుకొండ దిలీప్, బొంతు ప్రసాద్, ఏనుగుపల్లి శేఖర్, చిల్లే మణికుమారి, కోక్కిరి దుర్గాదేవి సభ్యులందరూ నరేంద్ర త్వరగా కోలుకోవాలని కోరారు.

## 16 నుండి పారిజాత గిరిలో ధనుర్మాస ఉత్సవాలు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానములో ఈ నెల 16వ తేదీ నుండి 2026 జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాస మహోత్సవ కార్యక్రమాలు జరపనున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అల్లూరి రామకృష్ణ,కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా ధనుర్మాసంమాసంలో అనేక విశేష కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 30వ తేదీ మంగళవారం ఉదయం 5 గంటల నుండి వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం, జనవరి 8వ తేదీ గురువారం ఉదయం 6 గంటల 30 నిమిషాలకు దీపోత్సవం,11వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కూడారై మహోత్సవము విశేష ప్రసాద నివేదన ,14వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు గోదా కళ్యాణం మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తామని ధనుర్మాసం నెల రోజులు గోత్రనామములు అర్చనకు 600 రూపాయలు ఒకరోజు ధనుర్మాస ప్రసాద వితరణకు 2వేల రూపాయలు కూడారై మహోత్సవ కార్యక్రమంకు 200 రూపాయలు గోదా కళ్యాణం మహోత్సవమునకు 1500 రూపాయలు చెల్లించి ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కార్యనిర్వహణ అధికారి తెలియజేశారు.నెల రోజులు తెల్లవారు జామున 5.30 నుండి తిరుప్పావై సేవా కాలము,తీర్థ ప్రసాద గోష్టి నిర్వహిస్తారని భక్తులు విశేష సంఖ్యలో ఈ ధనుర్మాస మహోత్సవంలో పాల్గొనవలసిందిగా కార్య నిర్వహణ అధికారి తెలిపారు.

## గవర్నమెంట్ ప్లీడర్‌గా నేమాల సుబ్రహ్మణ్యం



**ఏలూరు,మేజర్ న్యూస్.** ఏలూరు జిల్లా కోర్ట్ ప్రాంగణం.గవర్నమెంట్ ప్లీడర్ క్యాంపు ఆఫీస్ మాజీ గవర్నమెంట్ ప్లీడర్ బుడ్డా జగన్నాథరెడ్డి వద్ద నుండి ఛార్జ్ తీసుకుంటున్న నూతనంగా ఏలూరు జిల్లా గవర్నమెంట్ ప్లీడర్‌గా సీనియర్ న్యాయవాది నేమాల సుబ్రహ్మణ్యం,తో జూనియర్ అడ్వకేట్ ఆకులభాను శంకర్ నియమితులయ్యారు.

## ప్రస్తుత వరి సాగు దిగుబడులు ఆశాజనకం

**శంఖవరం, మేజర్ న్యూస్ :** శంఖవరం మండలంలో ప్రస్తుత వరి సాగు దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని వ్యవసాయ అధికారి పడాల గాంధీ తెలిపారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం వాద్రేవు వెంకటాపురంలో రైత్వారీ వ్యవసాయ క్షేత్రాల్లో గాంధీ పర్యవేక్షణలో వ్యవసాయ శాఖ సహాయకులు గురు వారం పంట కోత ప్రయోగాలను నిర్వహించారు. వరి మినికిట్ ఆర్.జి.ఎల్. 7038 రకం వరి సాగు చేసిన పొలంలో ప్లాట్‌కు 15.255 కిలోల దిగుబడి గమనించి, దీని ప్రకారం ఎకరాకు సుమారుగా 30 నుంచి 33 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని అధికారులు గణించారు. ఫలితంగా ప్రస్తుత వరి సాగు దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని వ్యవసాయ అధికారి గాంధీ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ. శ్రీనివాస్, వ్యవ సాయ, ఉద్యానశాఖ సహాయకులు క్రాంతి, శ్యాం సుందర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లోలాక్షి, రమణ పాల్గొన్నారు.

### బి.స్వాతికి జెఎన్టీయుకె 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ'

**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు బి.స్వాతి సమర్పించిన సిద్ధాంత వ్యాసం జెఎన్‌టి యుకె అధికారులచే ఆమోద ముద్ర పొందింది. బి.స్వాతికి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు లభించింది. బి.స్వాతి సమ ర్పించిన సిద్ధాంత వ్యాసం 'కంబషన్, పెర్ఫార్మెన్స్, ఎమిషన్ అండ్ రిగ్రెషన్ అనాలిసిస్ ఆఫ్ గాషిపియం ఆర్బో రియం బయోడీ జిల్'ను కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ పర్యవేక్ష ణలో సమర్పించారు.

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ల గోడౌన్‌ను గురువారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవియం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో ఏర్పా టు చేసిన భద్రతా ఏర్పాట్లను ఈవియం యంత్రాలు బి.యులు, సియులు, వివిప్యాట్‌లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పరిశీలన రిజిస్టరులో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంతకం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలో భాగంగా ఈవియం గోడౌన్‌కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు,మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవియం గోడౌన్‌కు పటిష్ట భద్రత కల్పించామన్నారు. ఎప్పటి కప్పుడు గౌడౌన్‌ను క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామన్నారు. ఈవియం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. జిల్లా కలెక్టరు వెంట జిల్లా కలెక్టరే టు సూపరిం టెండెంటు కె.సి.హెచ్. చల్లన్నదొర,తెలుగుదేశం పార్టీ ప్రతిని దులు కె.అచ్యుత్ బాబు,యూ.ఆనందం, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి వి.స్టాన్లీ బాబు,బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి రాతన్ కాంత్,జనసేన పార్టీ ప్రతినిధి టి.రాంచందు,బిజెపి పార్టీ ప్రతినిధి నెరుసు నెలరాజు ఉన్నారు.

## ప్రజల సంతృప్తి స్థాయిని మరింత పెంచేలా చర్యలు

మొదటిపేజి తరువాయి

మెరుగైన సేవలతో పాటు రైతులకు ధాన్యం సేకరణలో ఎటువంటి ఇబ్బందులులేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ సేవలలో ప్రజల సంతృప్తిస్థాయి మరింత పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పీడీ ఆర్.విజయరాజు,డిఎంహెచ్ఓ పి.జె.అమృతం, సిపిఓ వాసుదేవరావు, డిఎస్ఓ విలియమ్స్, పౌర సరఫరాల సంస్థ డిఎమ్ మూర్తి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాధ్ బాబు,ఆర్టీసీ ఆర్ఎం షబ్నమ్, ప్రభృతులు పాల్గొన్నారు.

### నేడు ఆగిరిపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజాదర్బార్

మొదటిపేజి తరువాయి

పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొం టారని,కనుక సమస్యలు ఉన్న వారు ఎవరైనా స్వయంగా వచ్చి అర్జీలు అందచేయవలసిందిగా కోరారు.

## అంగన్వాడివాడి సిబ్బంది స్మార్ట్ ఫోన్‌ల ద్వారా మేలైన సర్వీసులు

మొదటిపేజి తరువాయి

కార్యకర్తలు,64సూపర్వైజర్స్,7బిపిసిలకు స్మార్ట్ ఫోన్స్ అందిం చడం జరిగిందన్నారు. డిజిటలైజేషన్ సేవలు కొరకు స్మార్ట్ ఫోన్స్ ఉపయోగించాలన్నారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సమాచార రికార్డింగ్ మరింత వేగవంతం చెయ్యాలని ఆదేశించారు. పోషణ టేకర్ బాల సంజీవిని తదితర అంశాలను ఇక ఆన్‌లైన్‌లో ఎప్పటికపుడు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి,జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీలక్ష్మి, డిస్టిక్ కో ఆర్డినేటర్ పి.చంద్రశేఖర్, బిపిసిలు, సూపర్వైజర్స్, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 13న ఉమ్మడి ప.గో.జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్

మొదటిపేజి తరువాయి

యోగ్యమైన క్రిమినల్ కేసులు, సివిల్ తగాదాలు, కుటుంబ వివాదాల కేసులు, వాహన ప్రమాద భీమా కేసులు, బ్యాంకు లావాదేవీలు, తదితర కేసులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ప్రతిరోజు జిల్లా న్యాయసేవా అధికార సంస్థ భవనం నందు నందు ప్రీ లోక్ అధాలత్ సిటింగ్స్ నిర్వహిస్తున్నామని,రాజీయోగ్యమైన కేసులలో మధ్యవర్తిత్వం ద్వారా కౌన్సెలింగు నిర్వహించి కేసులు పరిష్కారానికి కృషి జరుగుతుందని తెలియ జేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 13,800 కేసులను రాజీయోగ్యమైన గా గుర్తించడం జరిగిందని, అలాగే 33 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగిందని, కక్షిదారులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కుని కేసులు పరిష్కారానికి కృషి చెయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ట్రఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు స్వయంగా చేపట్టిన జిల్లా ఎస్పి శివ కిషోర్

మొదటిపేజి తరువాయి

రద్దీ ప్రాంతాలు, స్కూల్-కాలేజీ పరిసరాలు ప్రత్యేకంగా పరిశీ లించారు. ఆకతాయిలు, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన తక్షణ చర్యలు తీసుకోవాలంటూ ఎస్పీ అధికారులకు ఇచ్చారు.

### జెసి అపూర్వ భారత్‌ని కలిసిన ఏపీజీఈఏ కార్యవర్గ సభ్యులు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అపూర్వ భరత్ ను కాకినాడ కలెక్టరేట్‌లో ఏపీజీఈఏ కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ మల్లాది జగన్నా ధం, సెక్రెటరీ రాంబాబు, అసోసైట్ ప్రెసిడెంట్ మెడికల్ & హెల్త్ రాత్నంరాజు, ఖజానా శాఖ స్వామి, కమర్షియల్ టాక్స్ వైస్ ప్రెసిడెంట్స్ డా.వెంకటేశ్వర్లు, డ్వామ ఏపీడీ భాను ప్రకాష్, ఐసీడీఎస్ సూర్య ప్రభ, జాయింట్ సెక్రెటరీలు మెడికల్ & హెల్త్ చీకట్ల శ్రీనివాస్,నాగలక్ష్మి హాజరయ్యారు.

# 31 జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయండి



**జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్ :** కార్మిక హక్కుల రక్షణకై జరుగుతున్న సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయండి ఏ రవి కార్మిక కర్షకలకు పిలుపునిచ్చారు గురువారం పట్టణంలో సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం టౌన్ సిఐటియు కన్వీనర్ పసల సూర్యరావు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రవి జెండా ఊపి ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సిఐటియు మే 30, 1970లో ఏర్పడిందని గత 55 సంవత్సరాలుగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు జరిపి అనేక విజయాలు సాధించిందని సిఐటి యొక్క అచలభారత 18వ మహాసభలు మొట్టమొదటిసారిగా కార్మిక వర్గ కేంద్రమైన విశాఖ నగరంలో ఈ నెల 31 నుండి జనవరి 4వ తారీఖు వరకు జరుగుతున్నాయని ఈ మహాసభలకు 70 లక్షల మంది కార్మికులు ఉద్యోగులు ప్రాతినిధ్యం వహిస్తూ దేశవ్యాప్తంగా కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు అన్ని రాష్ట్రాల నుండి కార్మిక వర్గం పోరాటాలకు నాయకత్వం వహిస్తున్నటువంటి కార్మికులు నాయకులు మూడు వేల మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి సూర్యకిరణ్ బొడ్డు రాంబాబు ఎం అశోక్ ఎం బాలరాజు పూసం దుర్గా వంగ గోపి ఏ రామచంద్రం కృష్ణ కే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించండి



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** మండలంలో ఉన్న వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు పోక్స్, సైబర్ క్రైమ్, శక్తి యాప్, డ్రగ్స్ చట్టాలపై అవగాహన కల్పించాలని మహిళా పోలీసులను ఎస్సై క్రాంతి కుమార్ ఆదేశించారు.

మండలంలో గ్రామపంచాయతీలలో ఉండే మహిళ పోలీసులకు జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని పాఠశాలలను పర్యవేక్షించి విద్యార్థి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు.గ్రామాలలో ఏటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ముందస్తు సమాచారం పోలీస్ స్టేషన్ కు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీసులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్ల సత్ప్రవర్తన కలిగి ఉండాలి

## : ఎస్సై క్రాంతి కుమార్



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** రౌడీషీటర్లు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడ కుండా సత్ప్రవర్తనతో సమాజంలో ఉండాలని జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ సూచించారు. గురువారం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు పోలీస్ స్టేషన్‌లో పలు అంశాలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. సమాజంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు లేదా క్రిమినల్ కేసులలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్ల సత్ప్రవర్తన కొరకు బైండోవర్ చేసి స్థానిక తహసిల్దార్ కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

# సినార్డ్ సంస్థ సేవలు అమోఘం

## సర్పంచ్ వెంకట్




**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్:** ఒంగోలుకు చెందిన సినార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ పేదలకు చేస్తున్న సేవలు అమోఘమని సీతారాంపురం సౌత్ సర్పంచ్ దొండపాటి వెంకట్ అన్నారు.గురువారం మండలంలోని సీతారాం పురంలో ఈ సంస్థ ఆధ్వర్యంలో ఇంటిపై కప్పుకునే బరకాలు, టార్బల్స్, టవల్స్,దుప్పట్లుతదితర వస్తువులను అందజేశారు. గ్రామంలో ఆర్థికంగా వెనకబడి తాటాకు ఇళ్లలో నివసిస్తున్న ఎస్సీ,యస్ టీ,బుడగ జంగాల నివాస ప్రాంతాల్లో వీటిని పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ దొండపాటి వెంకట్ హాజరై మాట్లాడుతూ 298 మంది పేదలకు ఈకాలంలో అవసరమైన పనిముట్లు అందజే యటం హర్షించదగ్గ విషయం అన్నారు. ఒంగోలుకి చెందిన మెంతా తుఫాను వల్ల నష్టపోయిన సహకారం అందించిందని అన్నారు.

సంస్థ ప్రతినిధులను సర్పంచ్ అభినందించారు. స్టార్ నెట్వర్క్ఐ హెచ్ హెచ్ సౌజన్యంతో ఈ సహకారం అందించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు డివివి సురేష్, శివశంకర్, సుజిత, విజయ భాస్కర్, వీఆర్వో నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. త్వరలో వీరందరికీ బ్యాంక్ అకౌంట్లో నగదు జమ చేస్తామని వారు తెలిపారు.

# 31 మందికి వైద్యసేవల కోసం రూ.13.69 లక్షలు అందజేత




**భీమడోలు,మేజర్ న్యూస్ :** ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు సిఫార్సు మేరకు ఉంగుటూరు నియోజక వర్గ పరిధిలోని 31మందికి వైద్యసేవల కోసం రూ.13.69 లక్షలు మంజూరయ్యాయని ,భీమడోలులోని ఆయన కార్యాలయ వర్గాలు తెలిపాయి. దీనిలో భాగంగా మండలనికి చెందిన 12 మంది, గణపవరం మండలానికి చెందిన ఏడుగురు, నిడమర్రు మండలం కేంద్రం నలుగురు, ఉంగుటూరు మండలానికి చెందిన 8మందికి లబ్ది చేకూరిందన్నారు.భీమడోలులోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని టిడిపి పార్టీకి చెందిన నాలుగు మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ఇతర ప్రముఖుల సమక్షంలో వాటిని లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి ప్రముఖులు ఉండవల్లి బాలానందం, కరణం పెద్దిరాజు, యుగంధర్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా పై పోలీసుల ప్రత్యేక డ్రైవ్



**దెందులూరు,మేజర్ న్యూస్ :** పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో దెందులూరు ఎస్ఐ శివాజీ వారి సిబ్బందితో కలిసి రోడ్డు భద్రతా పై ఏలూరు పోలీసుల ప్రత్యేక డ్రైవ్ గురువారం నాడు సోమవరపాడులో వాహన తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాల మేరకు, పెదవేగి సర్కిల్ ఇన్స్పెక్టర్ సీహెచ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో దెందులూరు ఎస్ఐ శివాజీ వారి సిబ్బందితో కలిసి రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. దెందులూరు ఎస్ఐ శివాజీ వారి సిబ్బందితో కలిసి దెందులూరు మండలం సోమవరప్పాడు గ్రామంలో విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు నిర్వహించి సుమారు 30 మంది మోటార్ సైకిల్ నడిపే హెల్మెట్ లేని వారికి జరిమానా విధించ కుండా వారిచే హెల్మెట్ హెల్మెట్ లు కొనుగోళ్లు చేయించారు.ఈ సందర్భంగా, తనిఖీలలో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై దెందులూరు ఎస్ఐ శివాజీ అవగాహన కల్పించారు.

# సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** సిఐటియు 18వ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ చిట్టి బొమ్మ కొండలరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ శుక్రవారం కలెక్టరేట్ దగ్గర జరిగే ధర్నాకు మండలంలోని అంగన్వాడీలందరూ తరలి రావాలని చిట్టి బొమ్మ కొండలరావు కోరారు.

ఈ సమావేశంలో సిఐటియు అధ్యక్షురాలు గొర్ల నాగమణి మాట్లాడుతూ 18 10 మినీ వర్కర్స్ క్వాలిఫికేషన్ రిలాక్స్ ఇచ్చి ఫ్రీ స్కూల్ మెయిన్ వర్కర్ గా మార్చాలని హెల్పర్లకు ప్రమోషన్ గైడ్లైన్స్ రూపొందించాలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని ఫ్రీ స్కూల్ పిల్లల తల్లికి వందనం అమలు చేయాలని కోరారు. విశాఖపట్నంలో జరిగే ఆలిండియా మహాసభలకు మండలములోని అంగన్వాడీలు ఆశా వర్కర్లు భవన నిర్మాణ కార్మికులు అందరూ తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి వర్మ కృషితో వందే భారత్

## రైల్వే బోర్డు సభ్యులు పెద్దిరాజు



**నరసాపురం,మేజర్‌న్యూస్:** నరసాపురం ప్రాంతానికి చెందిన ఎంతోమంది వందే భారత్ ఎక్స్ ప్రెస్ ను నరసాపురం వరకు పొడిగించాలని కోరారు. ఈ విషయంలో అనేక సార్లు కేంద్రానికి పలువురు లేఖలు కూడా రాశారు. నరసాపురం పార్లమెంట్ సభ్యులు,కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ కృషితో ఈనెల 15 నుండి వందే భారత్ ట్రైన్ నర్సాపురం నుండి చెన్నై బయలుదేరుతుంది.

ఈ సందర్భంగా రైల్వే బోర్డు సభ్యులు నడిపూడి పెద్దిరాజు గురువారం సూర్య ప్రతినిధితో మాట్లాడారు. కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ నరసాపురం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్ర మంత్రివర్గంతో మాట్లాడి ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేశారన్నారు. నరసాపురంలో ఈనెల 15న బయలుదేరునున్న వందే భారత్ భీమవరం, గుడివాడ, విజయవాడ, తెనాలి, ఒంగోలు, తదితర స్టేషన్లోఆగిచెన్నై చేరుకుంటుందన్నా రు.వందే భారత్ ట్రైన్ నర్సాపురం నుండి బయలు దేరడానికి తీవ్ర కృషి చేసిన శ్రీనివాస వర్మకు పెద్దిరాజు కృతజ్ఞతలు తెలిపారు.బిజెపి మండల అధ్యక్షులు మెరుగుమువ్వల దిలీప్‌కుమార్ తదితరులు మాట్లాడారు.

# నిరుద్యోగుల ఉద్యోగ అవకాశాలు కోసమే జాబ్ మేళా





## : ఎమ్మెల్యే ధర్మరాజు

**ఉంగుటూరు,మేజర్‌న్యూస్** :ఉంగుటూరు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన జాబ్ మేళాకు మంచి స్పందన వచ్చిందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు.ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎమ్మెల్యే ధర్మరాజు ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జాబ్‌మేళా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగాల హామీని అమలు చేస్తూ యువతకు ఆశా కిరణంగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందన్నారు.జాబ్ మేళాల నియామక ప్రక్రియలనుప్రత్యక్షంగా పర్యవేక్షించారు. నియోజకవర్గంలోని స్థానిక నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే దృఢసంకల్పంతో,ఏపీ స్కిల్స్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో 14కంపెనీలు పాల్గొని మొత్తం 1110 ఉద్యోగాలను ఈ జాబ్ మేళా ద్వారా అందుబాటు లోకి తీసుకువచ్చాయి. ఇలాంటి అవకాశాలను ప్రతినిరుద్యోగయువకుడుపూర్తిగా వినియోగించు కుని, తమ భవిష్యత్తును సుసంపన్నం చేసుకోవాలన్నారు.ఈ జాబు మేళాలలో 292 మంది హాజరు కాక 191 మందిని ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ఉంగుటూరు జిఆర్ మనోజ్, ఏఎంసి చైర్మన్ సూరత్తుల జ్యోతి, అయ్యప్ప,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి మాజీ ఎంపి కోటగిరి పరామర్శ



**లింగపాలెం,మేజర్ న్యూస్:** లింగపాలెం మండలం కొణిజర్ల గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన చెన్ను. వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను మాజీ పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ బాబు పరామర్శించి ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపి పార్టీ ఒక కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటని అలాగే కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఆయనతోపాటు నాయకులు మోరంపూడి జగన్, ముసునూరు వెంకటేశ్వరరావు, మండలం జడ్పీటీసీ సభ్యులు వరికూటి ప్రతాప్,కోటగిరి హరీష్ బాబు,కోటగిరి ధీరాజ్ కృష్ణ (చినబాబు) బేతిన మధు,భూపతి పుల్లయ్య, మాయ సత్యనారాయణ, పింగుల హృదయ రాజు,శ్రీకాకొల్లుస్టాలిన్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ సిబ్బందికి నగదు ప్రోత్సాహక బహుమతులు

**– అందజేసిన జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్**




**కైకలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో నడుస్తున్న కైకలూరు టౌన్ లోని పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులో పని చేస్తున్న బెల్లపు శ్రీహరి, షాహెదా బేగం, జీ. నాగలక్ష్మి ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ గురువారం నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సేవా నిబద్ధత పెట్రోల్ బంకులో పని చేసే సిబ్బంది విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, ముఖ్యం గా ప్రజలతో మర్యాద పూర్వకంగా నడుచు కుంటూ వారికి నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. పెట్రోల్ బంకులో పని చేసే వారు ఉత్తమ సేవలు అందించే వారికి గుర్తింపుగా ప్రతినెలా నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని, తద్వారా సిబ్బందిలో మరింత ఉత్సాహం పెరుగుతుందని తెలిపారు.జిల్లా పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులను విజయవంతంగా నడుపుతున్నందుకు, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు ఎస్పీ ఉద్యోగులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ పవన్ కుమార్,ఏఆర్ ఎస్ఐ రవీంద్ర, పెట్రోల్ బంకుల్లో పని చేసే ఉద్యోగులు పాల్గొన్నారు.

## లక్ష్మీగణపతి సన్నిధిలో ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ముదినేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలోని లక్ష్మీగణపతి ఆలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులతో మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి ,జనసేన , బిజెపి మండల అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు , సత్యవోలు నాగలక్ష్మి ,నాయకులు కోడూరు శేషుబాబు , కోటప్రోలు కృష్ణ , ఏఎన్ బాబు , పోసిన పాండురంగారావు , చల్లగుళ్ల ఆదిత్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు ట్యాబ్‌లు అందజేసిన విప్ నాయకర్



**మొగల్తూరు,మేజర్ న్యూస్ :** స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ప్రభుత్వ విప్,నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ అంగన్వాడీ టీచర్లకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. గురువారం 201 మంది అంగన్వాడీ టీచర్లకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ ట్యాబ్‌లు గర్భిణీలు,బాలాంతలు చిన్నారులకు మరింత సేవలను అందించేందు కు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మొగల్తూరు ప్రాజెక్టు అధికారి ఊర్మిళ, సూపర్వైజర్లు, ఇతర సిబ్బందితోపాటు నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలి

**– నూతన ఎస్ఐ హరి గోపాల్‌కు ఎమ్మెల్యే చింతమనేని సూచన**



**పెదవేగి,మేజర్ న్యూస్:** ఇటీవలపెదవేగి పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మడాల హరి గోపాల్ దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో గురు వారం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని మర్యాదపూర్వకంగా కలి సి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ కి ఎమ్మెల్యే చింతమనేని శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో నిత్యం వివాదాలు, అక్రమాలు, అసాంఘిక కార్యక్రమాలు, అమాయకులపై తప్పుడు కేసులు, దాడులతో దెందులూరు నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతిభద్రతల పరిరక్షణకు తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని అన్నారు. గ్రామాలన్నీ ఎంతో ప్రశాంతంగా ఐకమత్యంగా ఉంటున్నాయని, అటువంటి వాటిని తిరిగి మరో సారి అలజడలు సృష్టించి, గ్రామాల్లో ప్రశాంతత దెబ్బతీయాలని ఎవరు ప్రయత్నించినా, అదేవిధంగా అసాంఘిక కార్యక్రమాలు అక్రమాలకు ఎవరు పాల్పడినా కూడా వారిని ఉపేక్షించకుండా చర్యలు తీసుకుని సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే పోలీస్ అధికారులకు సూచించారు.

## దిశ యాప్ మొబైల్ ఫోన్‌లో ఉంటే మహిళలకు,విద్యార్థినిలకు రక్షణ




**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై గురువారం మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ యు రవిచంద్ర ఆధ్వర్యంలో శక్తి టీం సభ్యులు మహిళా ఎస్ఐ నాగమణి శక్తి యాప్ ఉపయోగాలను గురించి, మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. యాదవ నగర్‌లో ఉన్న సూర్య పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి యు రవిచంద్ర మాట్లాడుతూ శక్తి యాప్ మహిళా భద్రతకు సంబంధించిన అత్యవసర స్పందన అని,మొబైల్ అప్లికేషన్. దీనిని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అభివృద్ధి చేసిందని, ఇది ముఖ్యంగా మహిళలు,బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించేందుకు రూపొందించబడింది అని అన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ఉపయోగించిన లేదా డయల్ 112 కు సమాచారం అందించిన ఎడల. దీని ద్వారా సమీప శక్తి టీం గస్తీ బృందం తక్షణమే మీ వద్దకు చేరుకోగలదు.హెల్ప్ లైన్ నెంబర్ లను అందుబాటులో ఉన్నట్లు 112 ఎమర్జెన్సీ నెంబర్ 181 మహిళా హెల్ప్ లైన్ వంటి నెంబర్లను నేరుగా యాప్ నుండి కాల్ చేయవచ్చాన్నారు.

ఫ్రెండ్ ట్రాకింగ్,సేఫ్టీ షేరింగ్. మీ స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో లైవ్ లొకేషన్ ను పంచుకోవచ్చు అని తెలిపారు.

మహిళలు ఎక్కడ ఉన్నా సురక్షితంగా ఉండేందుకు పోలీస్ శాఖ తీసుకున్న అద్భుతమైన చర్య. ప్రతి మహిళా తమ ఫోన్‌లో ఈ యాప్ తప్పనిసరిగా ఉంచుకోవాలి అని మహిళా ఎస్ఐ నాగమణి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య స్కూల్ డైరెక్టర్ కె చంద్రశేఖర్ గారు ప్రిన్సిపల్ ఎస్ డానియల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,శక్తి టీం సభ్యులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా కేటాయించిన

# షాపుల్లో వ్యాపారాలు ప్రారంభించాలి





### – ఎమ్మెల్యే బడేటి చంటి ఆదేశం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** నిర్ణీత గడువులోగా కేటాయించిన షాపుల్లో వ్యాపారులు తమ వ్యాపారాలను స్వచ్ఛందంగా ప్రారంభించకుంటే సంబంధిత షాపులను వేరేవారికి కేటాయించడం జరుగుతుందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. 1టౌన్‌లోని చేపల మార్కెట్ వద్ద 2018 – 19 మధ్యకాలంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన షాపులు నిరుపయోగంగా ఉన్నాయనే విషయాన్ని పలువురు వ్యాపారుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే బడేటి చంటి గురువారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు.ప్రధానంగా కాలువ ఒడ్డున వ్యాపారాలు చేసుకునే వ్యాపారుల సౌకర్యార్థం ఇక్కడ నిర్మించిన సముదాయాల్లో 14 షాపుల్లో మాత్రమే వ్యాపారాలు కొనసాగుతూ ఉండడాన్ని గమనించిన ఎమ్మెల్యే మిగిలిన షాపుల్లో ఎందుకు వ్యాపారాలు సాగించడం లేదంటూ సంబంధిత షాపుదారుల్ని, అధికారుల్ని ప్రశ్నించారు. అలాగే మరికొన్ని షాపులు అసంపూర్తిగా నిర్మాణమై ఉండడాన్ని స్వయంగా పరిశీలించిన ఆయన ఆయా షాపులకు షట్టర్లు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలను ప్రారంభించాలని వ్యాపారులకు సూచించారు.అయినప్పటికీ సంబంధిత షాపుదారులు స్పందించకుంటే ఆ షాపులను వేరొకరికి కేటాయించాలని అక్కడికక్కడే అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఇదేక్రమంలో అక్కడున్న ఒక టీ షాపులో టీ తాగి ఎమ్మెల్యే బడేటి చంటి తనవెంట ఉన్నవారిలో జోష్ నింపారు.ఆయన వెంట ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,నగరపాలక సంస్థ కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు,డివిజన్ ఇన్‌ఛార్జ్ రాజామురళీ,క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మారం అను, చలువాది బాలకృష్ణ,ఆకుల కిషోర్,శిరిశీల రవికుమార్, వందవాశి సాయి భాస్కర్, విజయ ప్రకాష్,ఆర్ఐ గాంధీ, టిపివో సాయి తదితరులు పాల్గొన్నారు...

# సంఘ బహిష్కరణ చేసిన వారికి కోర్టు సమన్లు



**భీమవరం,మేజర్‌న్యూస్** : సంఘ బహిష్కరణ చేసినందుకు కోర్టు ఏడుగురికి సమన్లు జారీ చేసింది.పశ్చిమగోదావరి జిల్లాలోని కాళ్ల మండలం జక్కరం పేటకు చెందిన మేడిది యేసయ్య అనే వ్యక్తి సెయింట్ జాన్స్ లూథరన్ చర్చికి సంబంధించిన అకౌంటు వివరాలు అడిగాడని, లెక్కలు చెప్పమని కోరాడని, ఆదాయ,వ్యయంవివరాలు నోటీసుబోర్డులో పెట్టమని, సంఘస్తులకు బహిర్గతం చేయాలని కోరాడనే కారణంతో సంఘ పెద్దలు అతని సంఘ బహిష్కరణ చేశారని,ఈవిషయం కాళ్ళ పోలీస్‌స్టేషన్లో, జిల్లా ఎస్పీకి, రెవెన్యూ అధికారులకు యేసయ్య ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడంతో, సంఘ బహిష్కరణ ఆగకపోవడంతో ఏలూరుకు చెందిన సీనియర్ న్యాయవాది గొట్టుముక్కల రోనాల్డ్ రాజు ద్వారా చట్ట విరుద్ధంగా మేడిది యేసయ్య అనే వ్యక్తి కుటుంబాన్ని బహిష్కరించారని, సెక్షన్ 506ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని భీమవరంలోని ఒకటవ అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్‌దాఖలు చేశారు.సి సి/550/2025గా కేసు నమోదయిందని, దీనితో న్యాయమూర్తి 7గురికి సమన్లు జారీ చేయడంతో ఇటీవల కోర్టు విచారణకు హాజరయ్యారని, న్యాయమూర్తి ఈ కేసును వచ్చే జనవరి 16వ తేదీకి వాయిదా వేశారని పిటిషనర్ వివరించారు. యేసయ్యను, ఆయన కుటుంబ సభ్యులను ఎవరూ పలకరించరాదని, శుభకార్యాలకు, ఇతర కార్యక్రమాలకు ఆహ్వానించరాదని జక్కరం పెదపేట సంఘ పెద్దలు సిరింగి సునీల్, కోణాల యేసయ్య, పాము లాజరు, పాము సత్యం, చిలకపాటి సుందరరావు, మోసాల యోన, దొండపాటి శేఖర్ అనేవారు గ్రామంలో బహిరంగంగా ప్రకటించారనిపిటీషనర్ పేర్కొన్నారు. 2023లో ఏప్రిల్ 5వ తేదీన, 8వ తేదీన పైన పేర్కొన్న సంఘ పెద్దలు గ్రామంలో యేసయ్యతో ఎవరూ మాట్లాడరాదని ఆదేశించారని పేర్కొన్నారు. ఎవరైనా మాట్లాడితే 25 వేల నుండి 50 వేల రూపాయల వరకు జరిమాన విధిస్తామని హెచ్చరించారని అదే సంవత్సరంలో ఏప్రిల్ 9వ తేదీన ఈస్టర్ పండుగ సందర్భంగా అక్కడ చర్చి పాస్టర్ నా తల్లిదండ్రుల సమాధుల వద్ద ప్రార్థన చేయడం ఆనవాయితీ అయితే, ఆయన రావటానికి కూడా అనుమతించలేదని పేర్కొన్నారు. దీనితో నా కుటుంబాన్ని, నన్ను అవమానించి,సంఘ బహిష్కరణ చేసి, మనో వేదనకు నకు గురిచేసిన సంఘ పెద్దలపై చర్యలకుతాను కోర్టును ఆశ్రయించానని పిటీషనర్ యేసయ్య వివరించారు.

## అంగన్వాడీలకు,సూపర్వైజర్లకు 5జి ఫోన్లు అందజేసిన చేసిన ఎమ్మెల్యే ధర్మరాజు




**ఉంగుటూరు,మేజర్‌న్యూస్ :** గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగవంతమైన,నాణ్యమైన సేవలు అందించేందుకు అంగన్వాడీల కు, సూపర్వైజర్లకు 5జి మొబైల్‌ను కూటమి ప్రభుత్వం అందజేయటం జరిగిందని ఎమ్మెల్యే పత్స మట్ల ధర్మరాజు అన్నారు.భీమడోలు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని భీమడోలు,ఉంగుటూరు, నిడమర్రు, గణపవరం మండలాల్లో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలకు, సూపర్వైజర్లకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న 5జి మొబైల్ ఫోన్లను గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ధర్మరాజు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పంపిణీ చేసిన 4జి ఫోన్లు సరిగా పనిచేయకపోవడంతో, సేవల ప్రావీణ్యం తగ్గకుండా ఉండేలా 5జి నెట్‌వర్క్ ఫోన్లను అందించే కార్యక్రమాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయాలని ఎమ్మెల్యే సూచించారు.

మినీ అంగన్వాడిలను మెయిన్ అంగన్వాడిలుగా అప్‌గ్రేడ్ చేయడం తమ ప్రభుత్వం సాధించిన ముఖ్య విజయాలలో ఒకటని చెప్పారు.ఈ కార్యక్రమంలో భీమడోలు ప్రాజెక్ట్ అధికారి ఎం.ఎస్. రాజశేఖర్, పర్యవేక్షకులు భాగ్యలక్ష్మి, నూర్జహాన్, రూపం, బ్లాక్ కోఆర్డినేటర్‌తో పాటు అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో షీ టీమ్‌తో శక్తి యాప్ పై అవగాహన




**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** సిఎస్‌టిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. ప్రసాద్ బాబు అధ్యక్షతన కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ ,ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో షీ టీం తో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ వీర ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు సేవించటం వాటిని అమ్మటం నేరమని అలా చేస్తున్న వారి ఎవరైనా కఠినంగా శిక్షించబడతారని అన్నారు. ఫోక్సో చట్టం గురించి దానిలో ఉన్న శిక్షల గురుంచి, సైబర్ నేరాలు, తీసుకునే చర్యలు గురించి వివరించారు. రత్న కుమారి షీ టీమ్ నుండి మాట్లాడుతూ విద్యార్థులు దశ నుంచే ఎక్కువ చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని కాబట్టి మనం వ్యసనాలకు దూరంగా ఉండి కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రసాద్ బాబు,కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి. శ్రీనివాసరావు,కళాశాల ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డా.ఎమ్.మధు ,కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ సిహెచ్.రమా దేవి,కళాశాల లీగల్ క్లబ్ కన్వీనర్ టీవి రాంబాబు,అధ్యాపకులు ఎమ్.శ్రీనివాసరావు,డా.సిహెచ్.బదరీ నారాయణ,గాళ్ళ శ్రీనివాసరావు,పి.సన్యాసరావు,వి. హనుమంత రావు,ఆర్.విజయ దీపిక, కే వి వి శిరీషా, సి హెచ్. షాలిని ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బండారు తండ్రి ప్రతాప్ నాయుడుకు నివాళులు



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:**మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తండ్రి బండారు ప్రతాప్ నాయుడు సంవ త్సరీకం మండలంలోని సరిపల్లి గ్రామంలో ఆయన నివాసం లో గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్,మాజీ మంత్రి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, ఆర్డీఓ దాసిరాజు కూటమి నాయకులు, అధికారులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : ఎంపీపీ 'రామిశెట్టి '





**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీవో వై రామకృష్ణ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. రోగులకు ఇబ్బంది కలుగుకుండా చూడాలన్నారు.

విధులు పట్ల నిర్లక్ష్యంగా ఉండకుండా సమయపాలన పాటించాలన్నారు. అభివృద్ధి కమిటీ సమావేశములో పలు సూచనలు , సలహాలు ఇచ్చారు. భవనానికి మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్య అధికారిని శాంతిశ్రీ , జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహాకవి దుర్గానంద్ 'అంతర్గోళాలు' కావ్య ఆవిష్కరణ



**పెనుగొండ,మేజర్ న్యూస్:** స్థానిక ఎస్వికెపి డాక్టర్ కెవిస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ లో తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన అంతర్గోళాలు కావ్య ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవిఅప్పారావు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ తెలుగు భాష అంతరించిపోతున్న తరుణంలో తెలుగు భాషలో అమిత అభిమానాన్ని ఆదరణ పొందిన మహాకవి దుర్గానంద్ పునర్ముద్రిత మహాకావ్యం అంతర్గోళాలు ఆవిష్కరణ తమ కళాశాలలో జరగడం ఆనందదాయకమని అన్నారు.కళాశాల అధ్యక్షులు తాడి నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో తెలుగు భాషాభిమానం మానవీయ విలువలను పెంచుతుందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు మాట్లాడుతూ మహాకవి దుర్గానంద్ మహాకవి ఆవిష్కరణ 1983లో ఒకసారి జరిగిందని మరల 43 సంవత్సరాలు తర్వాత ఈ ఆవిష్కరణ జరగడం ఆనందదాయకమని వారు వ్రాసిన పుస్తకాలు విద్యార్థుల కొరకు గ్రంథాలయంలో అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ అంతర్గోళాల కావ్య సమీక్షకులు, విశ్రాంత తెలుగు విభాగాధిపతి డాక్టర్ రంకిరెడ్డి రామ్మోహన్రావు, విశిష్టతదిగా దక్షిణ భారత హిందీ ప్రచార సభ సభ్యులు డాక్టర్ పేరి శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాకవి దుర్గానంద్ జాషువా పేరదౌషి తర్జుమా కావ్య విశిష్టతను తెలియజేశారు. ఈ సమావేశానికి ప్రముఖ సినీగేయ కవి రసరాజు, ప్రముఖ రచయిత అనువాదకుడు దుర్గానంద్ కుమారులు చక్రాల హర్షవర్ధన్ రాజు,కవి సినీ దర్శకులు చక్రాల విపిన్ సూర్య ,ప్రముఖ కవయిత్రి రచయిత్రి భల్లం వెంకట రమాదేవి, తెలుగు విభాగాధిపతి కర్ని సురేష్ బాబు, తెలుగు అధ్యాపకులు కే వెంకట సుబ్బారావు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు, బాలికలు సామాజిక మాధ్యమాలలో జాగురుకతలో ఉండాలి



**పెనుగొండ ,మేజర్ న్యూస్:** సాంకేతికత దుర్వినియోగం అవుతున్న ప్రస్తుత తరుణంలో బాలికలు సాంఘిక మాధ్య మాలలో చాలా జాగురుకతలో వ్యవహరించవలసి ఉందని,ఏ ఆడపిల్ల తమ వ్యక్తిగత సమాచారమును,చిత్రాలను ఎవరితోనూ పంచుకోకూడదని,తద్వారా ఆడపిల్లలు, మహిళలు స్వీయరక్షణ ఏర్పరచుకొనుటకు కొంతవరకు అవకాశం ఉంటుందని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మరియు పితాని వెంకన్న జూనియర్ కళాశాల (ఎయిడెడ్) ప్రిన్సిపాల్ కొల్లి వేంకట రామ సూర్యనారాయణ అన్నారు.అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో కళాశాలలో మహిళలు, బాలికల పై డిజిటల్ హింసను ముగిద్దాం – ఐక్యంగా ముందుకు సాగుదాం అనే అంశం పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.పశ్చిమగోదావరి జిల్లా ఐద్వా జనరల్ సెక్రటరి శ్రీమతి పొగాకు పూర్ణ మాట్లాడుతూ బాలికలు, మహిళలు వారిపై జరిగే సామాజిక, గృహ, డిజిటల్ హింసవంటి వాటిని ధైర్యంగా ఎదిరించాలని పిలుపునిచ్చారు.అధ్యాపకులు కె సోని కుమారి,ఐద్వా జిల్లాకోశాధికారి సరిపల్లి జయప్రభ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతా పద్మ ,మండల కమిటీ సభ్యులు డి శకుంతల ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి దుర్గాప్రసాద్, టి రూపవల్లి, ఎస్ శ్రీనివాసరావు, కె సుబ్బలక్ష్మి తదితర సిబ్బంది, మండల కమిటి సభ్యులు నాగిశెట్టి లక్ష్మి దుర్గాభవాని, కానూరి తులసి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రలో అంతరిక్షంపై అవగాహన సదస్సు



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండల ంలోని సీతారాం పురంలో గల స్వర్ణాంధ్ర ఇంజ నీరింగ్ కళాశాలలో క్యూరియాసిటీ క్యాటలైజింగ్ స్పేస్ కల్చర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం స్పేస్టెల్ అకాడమీ, స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అకాడమీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు.ముఖ్యఅతిథిగా చంద్రయాన్ ఉపాధ్యక్షులు వి శేషగిరిరావు హాజరై ఇస్రో కార్యకలాపాల గురించి వివరించారు.రిమోట్ సెన్సింగ్ గురించి హైవే మురళీకృష్ణ, వ్యవసాయం అంతరిక్షం భారతీయ ఆర్థిక వ్యవస్థ పై కెవి రమణ విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ కె వి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుకుంటూనే ఈ-అగ్రి డిజిటల్ మార్కెటింగ్‌లో ఉద్యోగం చేయవచ్చు



**ఏలూరు,మేజర్న్యూస్ :** సర్ సి.ఆర్.రెడ్డి పి.జి.కళాశాల ఎం.కాం., ఎం.బి.ఏ., సి.ఐ.ఐ.ఈ., ఈ.డి.సి, ఐ.క్యూ.ఏ.సి.ఆధ్వర్యంలో గురువారం "అగ్రీ డిజిటల్ మార్కెటింగ్‌లో ఉద్యోగ అవకాశాలు" అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ఇ.కాం.ట్రేడింగ్‌లో చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా పనిచేస్తున్న మురళీకృష్ణచల్లా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ ఆయన విద్యార్థులు చదువుకుంటూనే ఇ.అగ్రీ డిజిటల్ మార్కెటింగ్‌లో ఉద్యోగం చేస్తూ ఆర్థికంగా బలపడవచ్చు అని తెలియచేశారు అందుకు సంబంధించి విద్యార్థులు ఇ.కిసాన్ వాల్ట్ అనే యాప్ ద్వారా సర్టిఫికేట్ కోర్సును చేసి రైతులు, గ్రామీణ సమాజఅభివృద్ధికి, వ్యవసాయ ఉత్పత్తిలో సాంకేతిక, కొత్త ఆవిష్కరణలను వినియోగించి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడవచ్చు అని మురళీకృష్ణ వివరించారు. పిజి కళాశాల డైరెక్టర్ డా.వి ఆర్ ఎస్ బాబు యలమర్తి మాట్లాడుతూ విద్యా ర్థులు వ్యవసాయ యూజర్ యాప్‌లపై కూడా అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈసందర్భంగాముఖ్యఅతిథిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి.జి.,యు.జి. కళాశాల కరస్పాండెంట్సకానాలశ్రీనివాసరావు, డా.కె.ఎస్.విష్ణు మోహన్, ప్రిన్సిపాల్ డా.కె.ఏ.రామరాజు, పిజి డైరెక్టర్ డావిఆర్‌యస్ బాబు యలమర్తి, ఎం.బి.ఏ. విభాగాధిపతి డా. ఆర్ శ్రీనివాసరావు, ఎం.కాం.విభాగాధిపతి ఏ. విజయ్ కుమార్, ఐ.క్యూ.ఏ.సి. కో–ఆర్డినేటర్ డా.జి రాము అధ్యాపకులు డా. వై సౌజన్య, డా. తేర రాజేష్, యం ఉపేంద్ర, జి.వి.ఎస్.రవీంద్రబాబు పి.అపర్ణ,వి. శ్రీనివాస రావు, సి.హెచ్. జ్యోతి, ఏవెంక టశ్రీరాం ఎన్.సురేష్‌కుమార్,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'మందలపు 'కు టీడీపీ నేతల ఘననివాళి



**కామవరపుకోట/ లింగపాలెం,మేజర్‌న్యూస్:** చింతలపూడి నియోజకవర్గ రాజకీయాలతో పాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మెట్ట ప్రాంత రాజకీయాలలో సుదీర్ఘ కాలం పాటు ప్రజాసేవలో నిమగ్నమై అహర్నిశలు శ్రమించిన మందలపు సత్యనారాయణకు కామవరపుకోట మండల టీడీపీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ అన్నారు. గురువారం మండల టీడీపీ నాయకులు లింగపాలెం మండలంలోని మఠంగూడెం గ్రామంలో మందలపు స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మందలపు రాజకీయ, ప్రజా జీవితాన్ని వారు గుర్తు చేసుకున్నారు.మందలపు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో కిలారు సత్యనారాయణ, తడికలపూడి సొసైటీ చైర్మన్ తూతా బాలాజీ కుమార్, కంఠమనేని అంజిమూర్తి, టిడిపి నాయకులు నందిగం శ్రీనివాసరావు, కొల్లిపల్లి ధర్మారావు, కారే సాల్మన్ రాజు, కట్టా చింతారావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా రోటరీ క్లబ్ సభ్యులు మల్లేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** స్థానిక రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పెనుమర్తి సురేష్ బాబు సెక్రెటరీ సంధ్యప్రవల్లిక ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సభ్యులు,శెట్టి అండ్ సన్స్ జ్యువెలరీస్ అండ్ డైమండ్స్ అధినేత యర్రంశెట్టి మల్లేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు గురువారం వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సిటీకేబుల్ ఎండి,సిటీ ప్రాపర్టీస్ అధినేత పాలపర్తి శ్రీనివాసరావు, టెక్స మో శ్రీరాములు,కొమ్ముకూరి నాగేశ్వరరావు,రోటరీ జిల్లా చైర్మెన్ జిఏ ప్రసాద్, చరిత హాస్పిటల్ అధినేత ప్రేమ్‌చంద్ ,జవ్వాజి ఉమా వెంకటేష్, ఉడా రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కృతజ్ఞతాయాత్ర చేస్తున్న టీచర్ ఎంఎల్‌సి గోపి మూర్తి



**పెదవేగి మేజర్ న్యూస్ :** ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వచ్చిన అవకాశాన్ని ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల తోడ్పాటుతో పోటీ చేసి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల చరిత్రలోనే మొదటి ప్రాధాన్యత ఓటులోనే అత్యధిక మెజారిటీ సాధించి అధికార ప్రతిపక్షాల నోట ఔరా అనిపించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపి మూర్తి పొందిన సహాయాన్ని మరిచిపోకుండా ప్రతి పాఠశాలలో అడుగు పెడుతూ తనకు ఎన్నికలలో తోడ్పాటు అందించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నారు.ఉపాధ్యాయ సమస్యలతో పాటు,ప్రజా సమస్యలపై పోరాడుతూనే శాసనమండలిలో తనదైన వాగ్దాటితో దూసుకుపోతూ కృతజ్ఞతాయాత్రలతో ఉభయగోదావరి జిల్లాలను కలయ తిరుగుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. దీనిలోభాగంగా గురువారం పెదవేగి మండలంలోని కొన్ని ఉన్నత పాఠశాలను సందర్శించారు. గార్లమడుగు ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ గోపిమూర్తికి మండల విద్యాశాఖ అధికారి ఐవివి ప్రభాకర్ రావు పుష్పగుచ్ఛం అందించిస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి వెంకటరమణ కోశాధికారి మేకా లక్ష్మీనారాయణ యుటిఎఫ్ సభ్యులు వీరంగి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బొల్లా చంద్రశేఖర్, సుదర్శన్,నవీన్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 21 నుండి జరిగే పల్స్ పోలియోకు పటిష్ట ఏర్పాట్లు



– అధికారులకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈనెల 21 నుండి 23 వరకు జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూజిల్లాలో 5 సంవత్సరాలలోపు 2 లక్షల 4 మంది చిన్నారులు ఉన్నారని, వీరిలో గ్రామీణ ప్రాంతంలో లక్షా 49 వేల 470 మంది, పట్టణ ప్రాంతాలలో 29 వేల 827 మంది, గిరిజన ప్రాంతాలలో 20 వేల 707 మంది చిన్నారులు ఉన్నారన్నారు. వారికి అవసరమైన వాక్సిన్ డోసులు సిద్ధం చేయాలన్నారు. ఈనెల 21వతేదీన ప్రతీ చిన్నారికీ 1707 వ్యాక్సినేషన్ కేంద్రాలు , 72 మొబైల్ కేంద్రాలు ద్వారా పల్స్ పోలియో వాక్సిన్ అందించేలా పటిష్టమైన ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్టీసీ బస్సు స్టాండ్లు, రైల్వే స్టేషన్ల వద్ద కూడా పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటుచేసి పోలియో వాక్సిన్ వేయాలన్నారు.అనంతరం 22,23వ తేదీలలో ఇంటింటికీ వెళ్లి పోలియో వాక్సిన్ తీసుకొని చిన్నారులను గుర్తించి,వారికి వారి ఇంటివద్దే వాక్సిన్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈనెల 21వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రతీ ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది,మహిళా మండలి సభ్యులు, స్థానిక ప్రముఖులను భాగస్వాములు చేయాలన్నారు. ఈసందర్భంగా పల్స్ పోలియోపై ముద్రించినవాల్ పోస్టర్లను జిల్లాకలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డా. పి.జె. అమృతం, డిసిహెచ్ ఎస్ డా. పాల్ సతీష్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ భీమేశ్వరరావు, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు,డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పీడీ శారద,ఆర్టీసీ ఆర్ఎం షబ్నమ్, డెమో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 12,13 తేదీలలో హేలాపురి 6వ బాలోత్సవం




**ఏలూరు,మేజర్ న్యూస్ :** సిద్దార్థ క్వెస్ట్ స్కూల్ నందు 12,13 తేదీలలో జరిగే హేలాపురి 6వ బాలోత్సవంకి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని హేలాపురి బాలోత్సవం చైర్మన్ అడుసుమిల్లి నిర్మలఅధ్యక్షులు అలపాటి నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి దేవరకొండ వెంకటేశ్వర్లు కార్యనిర్వాహక కార్యదర్శి గుడిపాటి నరసింహారావు తెలిపారు.ఈ మేరకు ఏలూరులో వారొక ప్రకటన విడుదల చేశారు. బాలల్లో విశాల మనస్తత్వం ఐక్యత భావాన్ని పెంచడానికి సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి శాస్త్ర సాంకేతిక పరిశోధనలు పట్ల ఆసక్తిని పెంచడానికి గత ఆరేళ్లుగా హేలాపురి బాలోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఏలూరు నగరం తో పాటు ఏలూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలలోని 350 పాఠశాలల్లోని ప్లే స్కూల్ నుండి 10వ తరగతి వరకూ విద్యార్థులు ఈ బాలోత్సవం పాల్గొంటారని చెప్పారు.అకడమిక్ రెండు భాగాలుగా అంశాలు ఉంటాయని చెప్పారు 20 తరగతి గదుల్లో అకడమిక్ 10 బహిరంగ వేదికలలో కల్చరల్ అంశాల తో పాటు ఏకకాలంలో ప్రతిభా పాత్ర ప్రదర్శనలు నిర్వహించబడతాయని చెప్పారు రెండు రోజులపాటు కరాటే కుంగ్ ఫు రూప్ స్కిప్పింగ్ వంటి ప్రత్యేక విన్యాసాలు విద్యార్థులతో ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.14వ తేదీ సర్ సిఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియం నందు నిర్వహించే బహుమతి ప్రధానం అభినందన సభలో వెయ్యి మంది విద్యార్థులకు మెడల్స్ మెమొంటోను అందిస్తామని చెప్పారు. విద్యార్థులు బాలోత్సవం ప్రాంగణానికి చేరుకోవడానికి నగరం నలుమూలల నుండి బస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

# 21 పల్స్ పోలియోని విజయవంతం చేయాలి







– 5 సంవత్సరాల వయసు గల ప్రతి చిన్నారికి చుక్కలు అందించాలి

**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టరేట్ పీజీ ఆర్ఎస్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా పల్స్పోలియో టాస్క్ఫోర్స్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డిసెంబర్ 21 ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని అన్ని శాఖలు అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో 2009 నుండి ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు అన్నారు. భారతదేశంలో 2012 నుండి ఎక్కడ కూడా పోలియో కేసులు నమోదు కాలేదని, కానీ సమీప దేశాలైన బాంగ్లాదేశ్, పాకిస్తాన్లో కొన్ని కేసులు నమోదైన దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు, బాలల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జిల్లాలో ఈ నెల 21వ తేదీన ఉదయం 6 గంటల నుండి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించాలని, దీనికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో –5 సంవత్సరాల వయసు గల 1,87,204 పిల్లలకు పోలియో చుక్కలు వేయవలసి ఉందన్నారు. 1,315 పోలియో బూత్లను ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ కార్యక్రమ నిర్వహణకు 5,520 మంది ఉద్యోగులకు విధులు కేటాయించడం జరిగిందన్నారు. ఆరోజు ఏ కారణం చేత అయినా తల్లిదండ్రులు పిల్లలకు పోలియో చుక్కలు వేయించకపోతే సిబ్బంది 22,23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి పిల్లలను గుర్తించి పోలియో వ్యాక్సిన్ అందించాలన్నారు. వలస కూలీలు, అసంఘిటిత కార్మికుల పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. ఊరు చివరిన గుడారాలు వేసుకున్న కుటుంబాలు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ గీతా భాయ్, ఐసిడిఎస్ పిడి.శ్రీలక్ష్మి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవ సదాలక్ష్మి,సి హెచ్ ఎస్ పి.సూర్యనారాయణ, డి ఆర్ డి ఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, డిపిఓ ఎం రామనాథరెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వి.ప్రసాద్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లస్కర్ల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి : సిఐటియు



**పెనుగొండ, మేజర్ న్యూస్:** వశిష్ట గోదావరి కుడి ఏటిగట్టు ఎగువ సెక్షన్ సిద్ధాంతం జలవనరుల శాఖలో పనిచేస్తున్న లస్కర్లకు గత ఏడు నెలలుగా వేతన బకాయిలు ఉన్నాయని కార్మికులు తెలిపారు. ఈరోజు సిద్ధాంతం లస్కర్లను కలిసిన సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వరదలు వస్తే 24 గంటలు పని చేసే లస్కర్లకు ప్రభుత్వం సంవత్సరానికి రెండుసార్లు వేతనాలు చెల్లిస్తుందని, నెల నెల వేతనాలు ఇవ్వకుండా వారిని నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఏడు నెలల బకాయిలు తక్షణం చెల్లించాలని లేకపోతే ఆందోళన చేపడుతామని అన్నారు. వీరికి పిఎఫ్ ఈఎస్ఐ వంటి సంక్షేమ పథకాలు లేవని, సంవత్సరానికి 12 నెలలు నెలలు అయితే 10 నెలలకే వేతనాలు చెల్లిస్తారని, పని 365 రోజులు చేయిస్తారని విమర్శించారు. ప్రస్తుతం రూ 10,500 కు జీఎస్టీ రూ.300 కోతపోను రూ.10200 వస్తుందని అన్నారు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని 12 నెలలకు వేతనాలు ఇవ్వాలని, ఏడు నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని లేకపోతే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లస్కర్లు కడలి చింతరావు, దాసిరెడ్డి పెదకాపు, జాస్తి ప్రభాకర్, యాతం మాధవరాయుడు,సిద్ధాంతం సిఐటియు నాయకులు కే రత్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలలకు దుస్తులు పంపిణీ



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** మానవ సేవే మాధవ సేవని తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన ప్రముఖ సువార్త ప్రసంగికురాలు చుండ్రు కళ్యాణి అన్నారు. పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్లో 25 మంది హెచ్ఐవి బాధిత బాలలకు గురువారం ఆమె ధన సహాయంతో నూతన దుస్తులు బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న వ్యక్తులను ఆదుకోవడమే నిజమైన దైవత్వం అనిపించుకుంటుందని, ప్రతి ఒక్కరు మానవత్వంతో స్పందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఆమె కుటుంబ సభ్యులతో పాటు హాస్పిటల్ వైద్యురాలు,మానవత ఆత్మీయ కమిటీ డైరెక్టర్ ముత్యాల శ్రీనివాస్,కార్యదర్శి శ్రీవాత్సవ ప్రదీప్,సభ్యులు చిలుకూరి భీమన్న, బోళ్ల శ్రీనివాస్,ఆరుమిల్లి సురేష్,గుబ్బల ఫౌండేషన్ చైర్మన్ గుబ్బల ప్రసాదు,ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి - 15 మంది అరెస్టు



**పెదపాడు,మేజర్న్యూస్ :** ఎస్సై కట్టా శారద సతీష్కి రాబడిన సమాచారం మేరకు గురువారం ఎస్ఐ సిబ్బందితో వడ్డీగూడెం గ్రామంలో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి 15 మంది వ్యక్తులను అదుపులోనే తీసుకున్నారు. వారి వద్ద నుండి 1,12,400 రూపాయలు,15 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసును నమోదు చేసినట్లు పెదపాడు ఎస్సై కట్టా శారద సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పెదపాడు మండలంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని డయల్ 112 కు గాని ఎస్ఐ ఫోన్ నెంబర్ కి 9440796637 సమాచారం అందించిన వెంటనే అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ సతీష్ తెలిపారు.

# సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి






– టీచర్ల ఆందోళనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ పుట్టా మహేష్

**ఢిల్లీ/ఏలూరు,మేజర్‌న్యూస్ :** సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులందరూ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లో ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునుంచి2010 ఆగస్టు నాటికిసర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాల్సిందిగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా గురువారం లోక్ సభలో 377 నిబంధన కింద టీచర్ల సమస్యను ఎంపీ లేవనెత్తారు.

సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులందరూ రెండేళ్ల లోపు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లో ఉత్తీర్ణులు కావాలని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ఉపాధ్యాయుల్లో అనిశ్చిత వాతావరణం సృష్టించిందన్నారు. విద్యా హక్కుచట్టం నియమాలు రూపొందించబడిన పుడు 23 ఆగస్టు2010 ముందు నియమితు లైన ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత నుండి మినహాయింపు ఇచ్చారనే విషయాన్ని ఎంపీ స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. 15నుంచి30 సంవత్స రాలుగా సర్వీసులో ఉండి పాఠశాల విద్యా వ్యవస్థకు వెన్నుముకగా మారిన ఉపాధ్యాయులకు ఇప్పుడు టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలని చెప్పటం ఆందోళన కలిగిస్తోందన్నారు. దశాబ్దాలుగా విద్యార్థులను తీర్చిదిద్దుతూ, తమ కెరీర్లో ఒక దశకు చేరిన ఈ ఉపాధ్యాయులను ఇప్పుడు ఈ ఎంట్రీ లెవెల్ పరీక్ష రాయమని బలవంతం చేయటం వారిని తీవ్రంగా బాధించిందన్నారు. కాగా కొద్దిరోజుల కిందటే ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్‌ను ఏలూరు క్యాంపు కార్యాలయంలో కలిసి టెట్ సమస్యను వివరించి సహకారం కోరారు. వారికి ఇచ్చిన మాట ప్రకారం సమస్యను పార్లమెంటు సాక్షిగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.

## 13న సిపిఐ ఆధ్వర్యంలో భూ సదస్సు : 'బండి '



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సిపిఐ శత వార్షికోత్సవాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేయం యు) ఆధ్వర్యంలో ఈనెల13న ఏలూరు లో రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలపై భూ సదస్సు జరుగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు తెలిపారు. సదస్సు ఈ నెల 13వ తేదీ శనివారం ఉదయం 10:30 గంటలకు సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం పైన జరుగుతుందన్నారు. సదస్సుకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, ప్రధాన వక్తగా దారి దీపం మాస పత్రిక చీఫ్ ఎడిటర్ డివివిఎస్ వర్మ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావు, ఆవుల శేఖర్,రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు,బి కే ఎం యు జాతీయ కార్యవర్గ సభ్యులు బి కేశవరెడ్డి, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,బి కే యం యు రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని వెంకటేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర భూ సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా 350 మంది వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తలు పాల్గొంటున్నారని బండి వెంకటేశ్వర రావు తెలిపారు.

# ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి చేసిన కృషి మరవలేనిది

– ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జలగం రాంబాబు



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి చేసిన కృషి మరవలేనిదని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జలగం రాంబాబు హర్షం వ్యక్తం చేసారు. గిరిజన సంక్షేమ శాఖలో బాషా పండితులు మరియు వ్యాయామ ఉపాధ్యాయ పోస్టుల అప్ గ్రేడేషన్ కు మంత్రి మండలి ఆమోదం తెలపడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జలగం రాంబాబు మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో పెండింగులో ఉన్న ఫైల్ క్లియరెన్స్ పొందడంలో ఎమ్మెల్సీ గోపి మూర్తి ఎంతో కృషి చేశారని అన్నారు. ఎమ్మెల్సీ గోపి మూర్తి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మంత్రి మండలి ఆమోదం కోసం అహర్నిశలు శ్రమించారని వారి పోరాట ఫలితంగానే గిరిజన సంక్షేమ శాఖలో భాషా పండితులు,వ్యాయామ ఉపాధ్యాయ పోస్టుల అప్గ్రేడేషన్ కు మార్గం సుగమం అయ్యిందని తెలియజేశారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎంతగానో రుణపడి ఉంటారని చెప్పారు. ఆయనతోపాటు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తెల్లం రాములు,జిల్లా గౌరవాధ్యక్షులు సోడెం రాజు, జిల్లా అధ్యక్షులు సరియం నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కుంజం రమేష్, జిల్లా సహ అధ్యక్షులు తెల్లం గంగరాజు తదితరులు ఉన్నారు.

# అన్ని శాఖలు రక్తదాన శిబిరాల్లో పాల్గొనాలి : జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్ :** అవసరమైన ప్రతి ఒక్కరికి రక్తాన్ని అందించేందుకు తమ వంతు సహాయంగా అన్ని శాఖలు రక్తదాన శిబిరాల్లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. దీనిలో భాగంగా రక్తం కొరతను తగ్గించేందుకు ప్రభుత్వ విభాగాల ఉద్యోగులు ప్రతి నెల 1వ శుక్రవారం,3వ శుక్రవారం రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రేపు డిసెంబర్ 12వ తేదీన జిల్లా కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరంఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రక్తదాన శిబిరంలో వివిధశాఖల అధికారు లు, ఉద్యోగులు పాల్గొనాలని,ఉదయం 10 గంటలకు రక్తదాన శిబిరం ప్రారంభించి మధ్యాహ్నం1 గంటవరకు నిర్వహించబడుతుందన్నారు. గత 12నెలల్లో వివిధ ప్రభుత్వ శాఖలనుండిఇలాంటి ప్రేరణతో మొత్తం1,166 యూనిట్లు రక్తాన్ని సేకరించినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

# ట్రాఫిక్ నియమాలు సక్రమంగా పాటించండి : డి.ఎస్.పి



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ఆగిరిపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం నూజివీడు డిఎస్పి కేవి వి ఎన్ వి ప్రసాద్ సిబ్బందితో కలిసి సెంటర్లోకి ట్రాఫిక్‌ను పరిశీలించారు. పెద్దకోటాయి సెంటర్ నందు గల జహీర్ హోటల్, యూనియన్ బ్యాంక్ వద్ద గల హనుమంత్ టీ స్టాల్ ను సందర్శించి, వాటి ముందు ఉన్న పార్కింగ్ చేసిన వాహనాలను క్రమబద్దీక రించారు. ఆగిరిపల్లి మెయిన్ రోడ్డుకు వన్ వే అవసరమని అంతకుముందు ఉన్న వన్ వే ను పునరుదించమని, ఆగిరిపల్లి దళిత సిఎస్ఐ చర్చి ముందు ఉన్న స్టాపర్ను ప్రతిసారి చెక్ చేయమని ఎస్ఐ శు భశేఖరికి సూచనలు ఇచ్చారు. ప్రజల వద్ద నుండి ఈ విధమైన సమస్యలు ఉన్నాయో తెలుసుకుని వాటిని సరి చేయవలసినది గా పోలీస్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. గంజాయి సేవిస్తున్న యువతను విద్యార్థులను ఒక కంట కనిపెట్టమని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూజివీడు డిఎస్పి, ఎస్ఐ శుభశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

– విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివశ్రీ



**కైకలూరు,మేజర్ న్యూస్ :** ఏవస్తువునైనా ఉత్పత్తి చేయగల నైపుణ్యం సామర్థ్యం కలిగిన విశ్వబ్రాహ్మణులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పారిశ్రామిక ప్రోత్సాహాలను అందిపుచ్చుకుని పారిశ్రామిక వేత్తలు గా ఎదగాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ ప్రధానకార్యదర్శి అప్పల భక్తుల శివకేశవ రావు (శివ శ్రీ)కోరారు బుధవారం రాత్రి కైకలూరు నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం,కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి శివశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంఘ అధ్యక్షులు తుపాకుల సోమాచార్యులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శివశ్రీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామికంగా అనేక ప్రోత్సాహాలు అందిస్తు న్నామన్నారు. సాంప్రదాయ వృత్తులకు సమాజంలో ఆదరణ తగ్గుతున్న నేపధ్యంలో ఆధునిక ఉత్పత్తులు ఉత్పత్తి చేసేందుకు ముందుకు రావాలన్నారు. గృహనిర్మాణరంగంలో అనేక నూతన ఉత్పాదనలు చోటుచేసుకు ంటున్నాయని అన్నారు. సామూహికంగా ఆధునిక యంత్రాలు సమకూర్చుకునేందుకు స్ఫూర్తి పథకం ద్వారా 2.50 నుండి 5కోట్లవరకు 90శాతం సబ్సిడీతో కామన్ మెషినరీ ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు.

# మానవత సభ్యులు పరామర్శ



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షులు అల్లూరి రామకృష్ణ ఆధ్వర్యంలో, గురువారం గుర్వాయి గూడెం వాస్తవ్యులు దల్లి భుజంగరెడ్డి వెన్నుపూస ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా వారిని పరామర్శించి,వారి ఆరోగ్య విషయాలు తెల్సుకుని, వారు త్వరగా కోలుకోవాలని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ కన్వీనర్ త్రిపుర రమేష్, ఆడిట్ ఛైర్మన్ దల్లి కేదారేశ్వరరెడ్డి, కార్యవర్గ సభ్యులు దల్లి అప్పలరెడ్డి, ఆత్మీయ సహకార కమిటీ అధ్యక్షులు గద్దె సత్యనారాయణ, సభ్యులు వెంకన్న బాబు,అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నేతల పరామర్శ



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ఇటీవల కొర్ర గింజల చంద్రశేఖర్ అనే వ్యక్తి మృతి చెందడంతో గుత్తుల వారి పేటకు వెళ్ళి వారి కుటుంబ సభ్యులను వైసిపి రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కాకినాడ జిల్లా మహిళా విభాగం ఇన్చార్జి కర్రా జయ సరిత పరామర్శించారు. ఈ సందర్భంగా జయ సరిత మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీకి వెన్నుదన్నుగా ఉండే వారని, చంద్రశేఖర్ అన్నదమ్ము లైన వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ కౌన్సిలర్లు శ్రీనివాసరావు హనుమంతరావులను పరామర్శించారు. జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు, బిసి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మామిడి శెట్టి చిట్టిబాబు, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవ రాజేష్,సీనియర్ నాయకులు రామానుజుల చిన మదు,రాపాక శివకుమార్ కుమారి జ్యోతి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు,